REGD. NO. A. 18 విడి ప్రతి 0-20 న. పై శుక్రవారం 29-9-61

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 39

## పంజాబీసుబా ప్రతిష్టంభన

పంజాబీ సుబా ఆందోళనోద్యమానికి సంబంధించి, ప్రధాని శ్రీ నెహ్రూ, హోంశాఖామంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిగారలతో అకాలీల పక్షంగా జరుగుతున్న సంప్రదింపులు ఆగిపోవడంతో, పంజాబు సమస్య విషయంలో ప్రతిష్టంభన ఏర్పడింది. ప్రభుత్వం నియమించదలచిన కమిషన్‌లో పంజాబీసుబా సమస్యను ఒక విచారణాంశంగా చేర్పించాలనే అకాలీల ప్రయత్నం విఫలంగావడమే యీ ప్రతిష్టంభనకు ముఖ్యకారణం. పంజాబీసుబా విషయంలో ప్రభుత్వవైఖరిని ప్రధాని శ్రీ నెహ్రూ సుస్పష్టం జేసిన తర్వాతగూడా, ఆ విషయమై అకాలీలు ప్రాకులాడడం అందని పండ్లకోసం అఱ్ఱులు చాచడమే కాగలదు.

తారాసింగ్ దీక్ష ప్రారంభించి నేటికి 46 రోజులు గడచినవి. ఆయన పరిస్థితి ఆందోళనకరంగా పరిణమించింది.

# నెల్లూరుజిల్లాలో మార్పుజరిగిన మూడుస్థానాలు

# ఎన్నికసంఘంలో శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డిగారు వ్యతిరేకిస్తారా?

★

## ఒకదశలో సర్వేపల్లిలో కొండయ్య పేరు సూచింపబడిందా?

★

## ముఖ్యమంత్రి ప్రమేయంతో కడకు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారిపేరు చేర్చబడిందా?

(మా హైదరాబాదు విలేఖరి)

మా త్రిత్రయ సమావేశంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి, అల్లూరిలమధ్య కేవలం పరోక్షయుద్ధం జరిగిపోయినా, ఇరువురికీ ఒక్క కల్లోలంలో సీటు ప్రకటించగల్గిన రాజకీయ చాతుర్యాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కళ్ళం రాజు ప్రదర్శించి, నాయకత్వ అర్హతను, లక్షణాలను ధృవపరచుకున్నారనిపిస్తోంది.

శ్రీకాకుళం, విశాఖజిల్లాలలో గజపతి రాజుల (పి. వి. జి.) అప్రతిహత ఆకాంక్షను యీడేర్చటం, తూర్పు గోదావరిలో "జగపతి రాజుల" కోర్కెదే పైచేయి కావటం, పశ్చిమ గోదావరిలో "అల్లూరిరాజుల"ది అగ్రపీఠం కావటం అంతా బ్రహ్మానందరెడ్డి అనుకూలతతోనే నడిచింది. అట్లే గుంటూరు జిల్లాలో బ్రహ్మానందరెడ్డిదే బ్రహ్మవాక్కు అనిపించుకున్నారు. ఎవ్వరికీ కాని కృష్ణాజిల్లాలో మాత్రమే "యథాస్థితి"ని (న్యూట్రాలిటీ) పాటించి, ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులందరికీ టిక్కెట్లదానం జరిగింది.

ఇక నెల్లూరుజిల్లాకు సంబంధించినంతవరకు ఏ. సి. చెప్పేదంతా యేమిటో యీ త్రిమూర్తులకు ముందే ఎరుకగదా? ఆయనదే ఆజిల్లా సెలెక్షన్లలో పైచేయి అనిపించారు.

శ్రీ గోపాలరెడ్డి తరువాత, ఒత్తిళ్ళ ఫలితంగా వంగల్లు కోదండరామిరెడ్డి, కోవూరు దశరథరామిరెడ్డి గారలకు సీట్లు వచ్చాయని వినికిడి. అట్లే [illegible] కేటీలో కదటం జరిగింది.

ఈ జిల్లాలో పై ముగ్గురు మినహా మిగతా వారంతా ఏ. సి. మనుష్యులే, ఐనా ఏ. సి.కి అది తృప్తిని కల్గించలేదు. జిల్లాలో ఒక్క సీటుగూడా పోకుండా అన్నీ తన అధీనంలోనే వుండాలనీ, ఆ నాడు గాని యీ త్రిమూర్తుల చర్య తనకు నిందుగా ఆమోదనీయంగాదనీ, బాహాటంగానే అంటున్నారు.

ఐతే తీరా యీ త్రిమూర్తుల సిఫారసులు కదిమంది సభ్యుల పూర్తికమిటీ ముందుకు వచ్చినపుడు, యీమూడు నియోజకవర్గాల విషయంలో ఏ. సి. ఎదిరించుతాడా అని అప్పుడే ఒకసవ్వడి బయలుదేరింది. తెలంగాణాలో వి. బి. రాజు ఆశీస్సు [illegible] కారణాలవల్ల ఇటీవల ఏ. సి.కి బాగా సన్నిహితంగా వుంటున్నాడు. తెలంగాణాలో ఆయనకు అంతో ఇంతో టోపీ పెట్టబోతున్నారు. దీన్ని ముందుగానే తనిఖీగట్టి 'పోరాటచర్య'కు తోడచరచటంలో ముందుకురికే ఏ. సి. సరసకు చేరుతూండవచ్చు. చేరిన వాడిని సద్వినియోగం చేసుకోవటం ఏ. సి.కి చేతగానిపని కాదుగదా! కాబట్టి పూర్తి కమిటీలో వి. బి రాజుద్వారా నెల్లూరు

—కొరవ 6-బి పేజీలో

## సమావేశపు తొలిరోజు

ఎన్నికసంఘం25తేది తొలిసారి సమావేశమైనప్పుడు ఇష్టాగోష్టిగా ప్రారంభమైన సంప్రతింపులు, చమత్కార వ్యాఖ్యానాలుగామారి, నిశితధోరణిలోకి దిగి, వేడిని అందుకొని రంగం దద్దరిల్లే పరిస్థితి కలిగిందని, ఇంతలో శ్రీ ఏ. సి. సంభాషణల ప్రస్తావనసుమార్చి "ఎన్నికలసంఘ సమావేశాలు వాయిదాలు పడుతూ మూడురోజుల కొకపర్యాయం జరిగేట్లయితే నగరంలోని పెద్ద హోటళ్ల వారంతా కాంగ్రెస్ ఎన్నికలనిధికి రూ 30,000లు విరాళమివ్వడానికి సిద్ధంగా వున్నారని" సీరియస్‌గా చమత్కరించడంతో అందరిదృష్టి దానిమీదకుపోయి అసలువేడి చల్లారిపోయిందని రాజకీయ వర్గాలలో వినిపించింది.

—మా. హై. వి

## తెలంగాణా అభ్యర్థులజాబితా పరిశీలన లోతుపాతులు

(మా హైదరాబాదు విలేఖరి)

తెలంగాణాకు సంబంధించినంతవరకు, ఎన్నికలసంఘానికి ముందు తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు కార్యవర్గం దరఖాస్తులను పరిశీలించి ఎన్నికలసంఘానికి సిఫారసు చేయవలసివున్నది. అదనిఅంతా 'త్రిమూర్తి సంఘం' ఆంధ్రజిల్లాలలో గావించిన పద్ధతి పోలసంఘం లాంటిదే కాబట్టి, తెలంగాణా కార్యవర్గ నిర్ణయాలలో మా త్రిత్రయ ప్రమేయం వుండరాదనే ధర్మోక్తిని బయలుదేరదీశారు.

కానీ దీన్ని ఎన్నికల సంఘం ఆమోదిస్తుందా? ఆమోదించే అవకాశంలేదు అని తెలుస్తోంది. అందువల్లనే తెలంగాణా సిఫారసుల పునఃపరిశీలనకు త్రిమూర్తిసంఘం 9వ తేదిన సమావేశం కాబోవటమే దీనికి బలమైన తార్కాణం.

తెలంగాణాలో నాలుగు బృందాలున్నాయి. ఎవరికివారుగా, ఇండిపెండెంటుగా పైవారి ప్రోద్బలంతో తమవారికే హెచ్చుగా టిక్కెట్లు యిప్పించుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్రిమూర్తుల సంఘంలో మా విలేఖరికి తెలిసినంతవరకు తెలంగాణాలోని ఒకానొక రెడ్డియువమంత్రికి యిరువురు బాగా అనుకూలంగా వుంటారనీ, మూడవసభ్యుడుకూడా తన అనే ప్రత్యేక వ్యక్తి లేనపుడు, ఉన్నవారిలోనే తాంత్రికం లేని, ఆ యువ రెడ్డిమంత్రిని మంచిచేసుకోనున్నట్లు వదంతులు వ్యాపిస్తున్నాయి.

ఇదంతా తనిఖీగట్టిరేమో, త్రిమూర్తుల ప్రమేయము లేకుండా చెయ్యాలని పెద్దగ్రహాలు

—కొరవ 6-బి పేజీలో.

... నిర్మల ...

### కాఫీపొడి - కాఫీగింజలు

| | | |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | 400 గ్రాములు | రూ. 3—25 |
| ప్లాంటేషన్ కాఫీపొడి "A" | 400 గ్రాములు | 3—00 |
| హోటలు కాఫీపొడి | 400 గ్రాములు | 2—75 |

ప్యాకింగు : 400; 200; 100; 50 గ్రాముల్లో దొరకును.

| | | |
|---|---|---|
| నీలగిరి గుండు కాఫీగింజలు | 1 కిలో | రూ. 5—40 |
| ,, "A" బద్ద ,, | 1 కిలో | 5—10 |
| రోబస్టా గుండు కాఫీగింజలు | 1 కిలో | 3—90 |

పై ధరలపైన సేల్సుటాక్సులేదు - వ్యాపారస్తులకు మంచికమీషను.

గ్రాము : నిర్మల ఫోను : 280.

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

# ఇదీ లోకవృత్తం

లోకసంచారి

- నెహ్రూ రస్సెల్‌కంటే గొప్పభాగ్యశాలి కాగలడు
- దడబుడల్‌గా బిరుదుంటే భయపడతారా?
- మాక్మిలన్‌పార్టీ యిక పాలనజేయుటం తగదు
- హామర్‌షెల్డ్ హత్యతో బోధపడిన పాశ్చాత్యుల ప్రమాదకరమైన రాజకీయ ధోరణి
- ఆఫ్‌గనిస్తాన్ రెండు ముక్కలవుతుందా?

సత్యాగ్రహి రస్సెల్ శంఖారావం పూరించినాడు. అణ్వస్త్రాలను విరోధించే ఉద్యమం అంతర్జాతీయం కావలెనన్నాడాయన.

రస్సెల్ ఇటువంటి ఉద్యమంలో కృష్ణజన్మస్థానాన్నలంకరించి మహాభాగ్యశాలి కానాడుగదా! తనకట్టిమహాభాగ్యం అబ్బలేదే? అని నెహ్రూ తలిశపించినాడు. చిత్తశుద్ధిగల ఈ మహామహుడు ఈ విషయంలో సంకల్పశుద్ధిని పొందితే, రస్సెల్ కూడించిన అంతర్జాతీయోద్యమానికి తానే నాయకుడు కాగలడు. రస్సెల్‌కంటే గొప్ప భాగ్యశాలి కాగలడు.

ఈ ఉద్యమంతోబాటు ఇంకొక మహోద్యమం కావలెను. ఇటువంటి ఉద్యమాలన్నింటికీ అది పునాదిరాయి కాగలదు. ప్రపంచాన్ని ఉద్ధరించవలచిన పెద్ద తహిల్యాన్ల పాలూటిక తత్వాలలో దేనినైనా అనుసరించదంతప్ప ఇతరులకు గత్యంతరం లేదనేవాదాన్ని పటాపంచలు చేయవలెను. అటు జనాన్నీ, ఇటు జనాన్నీ స్వేచ్ఛగా తలియనిస్తే, ఉభయులకు అంగీకారమైన పద్ధతిలో ఏవోకొన్ని విధానాలు వృద్ధికివచ్చి, వైరంలేకుండా వర్ధిల్లగలవు.

బెల్‌గ్రేడ్‌లో ఆరంభమైన కథను కొనసాగించవలసి యున్నది. రాజ్యాలలో 'గొప్పోరు' చెప్పినట్లే జరగవలెను లేకవారు కలహిస్తే జనం అటో ఇటో పోవలెను అనే సంఘాపుమాదుగా 'గొప్పోరి' చేష్టలను పరీక్షేయడానికి స్వతంత్రులంతా సమకూడినారు. అంతవరకు బాగానేవుంది.

కాని, రాజకీయ స్థాయిలోగాక తాత్విక స్థాయిలోకూడా 'పరీక్ష' జరగవలెను. లేకుంటే శాశ్వతంగా 'పెద్దలు' సహజీవనంలోనే సమాకలహం సాగిస్తూ, లోకాన్ని ముంచివేస్తారు. ఇప్పటి నాగరిక ప్రపంచానికిదే స్వస్తి.

• • •



కంటకప్రాయమైన కమ్యూనిస్టు జర్మనీనుండి పశ్చిమజర్మనీకి పరుగెత్తదలచి తూర్పు జర్మనీపోలిస్ నిరోధించగా విచారంతో వెనుదిరిగి పోతున్న వృద్ధ దంపతులను చిత్రంలో చూడవచ్చు. పశ్చిమ జర్మనీలో తూర్పు జర్మనీవారు అడుగుపెట్టకుండా ద్వారాలు బంధించి నిర్బంధాలు పెంచినా ఆ ఒక్కమాసంలోనే 47,433 మంది తప్పించుకొని పోగలిగారట. 1949 నుండి మొన్న ఆగస్టు అంతంవరకు పశ్చిమ జర్మనీకిచేరిన తూర్పు జర్మనీ వాసులసంఖ్య 27,12,547 అట!

లార్డ్ మేయర్ ఆఫ్ లండన్ అని దడబుడల్‌గా బిరుదం పుర్రేటప్పటికి ప్రపంచం భయపడిపోతుందా? బొంబై, కలకత్తా, మద్రాస్ మేయర్‌వంటివాడాయన. ప్రభుశక్తి ప్రతినిధికూడా కాడాయన. జనశక్తికి ఒక పౌరచిహ్నం. అందువలన ప్రపంచంలో జనం దేనినిగురించైనా ఆక్రోశించివిపోతూవుంటే, దానిని స్పష్టంగా ప్రకటించవలసిన బాధ్యత ఆయనమీద వున్నది.

ఆ మానవుడు దానిని విస్మరించి, అట్టి బాధ్యతనుగైకొన్న మరొక పుణ్యుడు గావించిన తప్పిదనపై మహాక్రుద్ధుడై 'ఈ అధిక్రమంగం మానకపోతే, నాకిష్క ఊరుగాక తప్పదునుమా' అని హెచ్చరించెను.

రస్సెల్ ఉద్యమాన్ని ప్రశంసించినందుకు నెహ్రూమీద కారాలు మిరియాలు నూరిన గోపాల (ఈయనే లండన్ లార్డ్ మేయర్) తల్కొన తుల్కొంది! నెహ్రూను 'శిక్షించే' హక్కు ఆయన కెక్కడిదంటారా — అది బాదరాయణ సంబంధం.

నెహ్రూ లండన్ వెళ్ళినప్పుడు, ఆ పురపాలక సంఘం ఆయనను సత్కరించింది. ఆ సన్మానపత్రం పొందినవారు లండన్‌లోజరిగే గొడవల్లో జోక్యం కల్గించుకుంటే మర్యాదను అతిక్రమించి, శిక్షణచర్యకు పాత్రులు కాగలరట!

గమనించారా, లార్డ్ మేయర్ ఆఫ్ లండన్ మహాదాంబికుడు!

• • •

ఆంగ్లావనిలో యింక మాక్మిలన్‌పార్టీ వారు పాలనచేస్తూవుండడం దాని భవిష్యత్తుకు మంచిదిగాదు. లేబర్ పార్టీ అధికారంలో వుంటే, మాక్మిలన్‌పార్టీ కాకరు పత్రికలలో ఏమిప్రకటించినా ప్రభుత్వాన్ని ఆరాధించరు. టోరీ పత్రికలలోగ్రానే పిచ్చిప్రాతలను ఖండించలేని స్థితిలోవుంటూ, తననీతిని విరుద్ధంగా నడతలేని నిస్సహాయస్థితిలో వుంటూ టోరీపార్టీ ప్రభుత్వం ప్రపంచంలో నవ్వులపాలవుతున్నది.

ప్రపంచంలో సామ్రాజ్యం అల్లకైపోతూ వుండేసరికి, బ్రిటన్‌లో కొందరికి పిచ్చికెక్కి పురుతున్నవి. లేకుంటే కటాంగాలో ఐరాస దళ్యాన్ని ఖండించడంవల్ల ఆంగ్లేయులకు కల్గిన లాభమేమిటి? ఆ సీమలో త్షోంబేతోపాటు తామూ రాగినవులలో పెట్టుబడిపెట్టివుండవచ్చును. ఈ పిచ్చిచేష్టలవలన

— తరువ 7-వ పేజీలో

## రైతులోకం * * *

# రసాయనిక ఎరువులబదులు గ్లైరిసీడియా ఆకు

గ్లైరిసీడియా—వినడానికి కొత్తపేరు. ఇది మన దేశపు చెట్టుకాదు. విదేశాలనుంచి తేబడింది. అయితే ఏం? ఎరువుకు కల్పవృక్షం వంటిది.

అసలు అన్ని ఎరువులలోనూ పచ్చి ఆకు ఎరువులు చాల. పచ్చి ఆకు పస్యములు రెండు విధములుగావున్నవి. ఒకటి: ఆయా కాలములలో అప్పటికప్పుడు పెంచబడేవి. ఉదాహరణకు సిలి, ధ్యాంచా, జనుము, పిల్లిపెసర ఇవి అవసరమైన సమయానికి ముందుగా పెంచబడుతవి. అయితే వర్షాలులేనప్పుడు వీటిసాగు కష్టతరం. పైగా ఏదో చిన్న కొంత్రవుండి పైరుతరువాత పైరుపెట్టుకొని భుక్తిగడుపుకొనే సన్నకారురైతులకు ప్రత్యేకంగా పచ్చిఆకు పైరులను పెట్టడం సాధ్యంకాదు. ఇక రెండోవి ఎప్పుడూవుండే పచ్చిఆకుచెట్లు—అనగా కానుగ, వేప, దిరిసెన, గ్లైరిసీడియా. ఇవి రైతుకు సౌకర్యవంతమైనవి. వీటిలో గ్లైరిసీడియా మిక్కిలి అనువైనది.

గ్లైరిసీడియా త్వరగా పెరిగేస్వభావంగల చెట్టు. అంతేగాక ఎరువుకిచ్చే దీనిఆకులు ఇతరచెట్లకంటె హెచ్చు. దీని కొమ్మలలో 2.9 శాతం నత్రజని, 0.5 శాతం ఫాస్ఫొరస్, 2.8 శాతం పొటాషు వున్నవి. దీని ఆకులు, పుల్లలుత్వరగాకుళ్ళి నేలకు ఆహారంగా అందుబాటులోకివస్తాయి. ఎకరానికి 3 వేలపౌనుల గ్లైరిసీడియా కప్పితే అది 250 పౌనుల సల్ఫేట్ ఆఫ్ అమోనియా, 100 పౌనుల సూపర్ ఫాస్ఫేట్, 100 పౌనుల మూరియేట్ ఆఫ్ పొటాషుకు సమానం. అనగా 50పౌనుల నత్రజని 16 పౌనుల ఫాస్ఫోరిక్ ఆసిడ్, 54 పౌనుల పొటాషు నేలకు లభిస్తుందన్నమాట. అంటే గ్లైరిసీడియా ఆకునుపయోగించి రైతు ఎకరానికి రూ. 75 లు ఆదాచేసుకోవచ్చు. దీనివల్ల పరిపంట దిగుబడి నూటికి 40 వంతులు అధికంగా వుంటుంది.

ఈ చెట్టు నిడుపాటి కొమ్మలతో త్వరగా 20 కి 25 అడుగులఎత్తు పెరుగుతుంది.

—తరువ 7-వ పేజీలో


## రా రండోయ్! రా రండోయ్!!

## పిల్లలారా—రా రండోయ్!!!

* * * * * *

మీ కోసం - మీ ఆరోగ్యంకోసం - మీకు బలము చేకూర్చేందుకోసం అచ్చం నేతి మిఠాయిని తయారు చేస్తున్నాము. రకరకాల నేతిమిఠాయి, బందర్ - బంబయి, కాశీ - కష్మీర్, అలిఘర్—ఆఫ్ఘన్, దేశ-దేశాల మిఠాయీలన్నీ మీ కొరకే తయారు.

తీపు పొట్లం 2 అణాలు
కారం ,, 1 అణా

గాంధీగారి జన్మదినోత్సవ సందర్భమున పిల్లలకోసం అనేకరకాల స్పెషల్ మిఠాయీలు ప్రత్యేకముగా తయారు చేయబడును.

## శ్రీ రమణ నేతిమిఠాయి స్టాల్

ట్రంకురోడ్డు—నెల్లూరు

# ఇతర జిల్లాలు

## * రాయలసీమ జిల్లాలలో దుర్భిక్ష పరిస్థితులు
## * ఏడుకొండలవానికి లక్ష రూపాయల ముడుపు చెల్లించిన భక్తుడు: ఇజ్జకంటాక్కువారి గాలింపు
## * పోలీస్ రక్షణలో పలపట్లసమితి సమావేశం
## * వాల్తేరు గ్రామీణ సహకార విద్యార్థి సంఘం

రాయలసీమలో యీ ఏడాది సకాలంలో వర్షాలు కురవనందున అనావృష్టి ఏర్పడింది. గడచిన మూడు నెలలుగా అనేక ప్రాంతాలలో చినుకుపడనందున నాటిన పైర్లన్నీ ఎండి పోయినవి. చాల చెరువులలో నీరులేకుండా పోయింది. బావులలోకూడ నీరు యింకి పోతున్నందువల్ల, కొన్ని గ్రామాలలో త్రాగే నీటికికూడ కొరత ఏర్పడినట్లు వార్తలు తెలుపుతున్నాయి. అనావృష్టి కారణంగా అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో దుర్భిక్ష పరిస్థితులేర్పడినవి.

### అనంతపురంజిల్లా

అనంతపురంజిల్లాలో, ఉత్తర కార్తెలో కూడ చినుకుపడలేదని, పైర్లు ఎండిపోతున్న వనీ, ఎండిపోతున్న పైర్లను కోసి పశువుల మేతక్రిందవాడుతున్నారని, ఆజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. లక్ష్మన్న ప్రకటించారు. వ్యవసాయపు బావులలో నీరు తగ్గి పోతున్నదని, ఆబావులక్రింద వేసినపైర్లుకూడ ఎండిపోతున్నట్లు చెప్పారు.

ఈ జిల్లాలో ముఖ్యంగా హిందుపురం, మడకశిర, గుత్తి తాలూకాలలోను, ఉరవకొండ సబ్ తాలూకాలోను క్షామపరిస్థితు లేర్పడినట్లు తెలుస్తున్నది. హిందూపురం తాలూకాలో వర్షాలుపొత్తుగాలేవని, వర్షాలు రాగలవనే ఆశతో పెట్టిన పంటలన్నీ విఫలమైనాయని ఆ తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. యస్. సూర్యనారాయణ ప్రకటనచేశారు. మడకశిర తాలూకాలో నాలుగు మాసాలుగా వర్షాలులేనందున కొన్ని, కొర్ర పంటలు ఎండిపోయాయనీ, బావులలోకూడ నీరు యింకిపోతున్నదనీ, కొన్నిగ్రామాలలో త్రాగునీటికి కొరత కనుపిస్తున్నదని మడకశిర వాస్తవ్యులు శ్రీ ఆనందకృష్ణయ్య వ్రాశారు. ఉరవకొండ సబ్ — తాలూకాలోకూడ దుర్భిక్ష పరిస్థితులేర్పడినవనీ; చాల గ్రామాలలో మంచినీటికరువు హెచ్చుగావుందనీ, యీ తాలూకాలోని పాల్తు, ఛాయాపురం గ్రామాలవారు నాలుగైదుమైళ్లువెళ్లి ఎడ్ల బండ్లమీద నీరుతెచ్చుకొని త్రాగుతున్నారని, అట్లా తెచ్చుకోలేనివారు యింటింటికిపోయి, యాచించి నీరు తెచ్చుకుంటున్నారని ఉరవకొండ పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ కుగ్రం చిన్న వెంకన్న ప్రకటించారు. ఈ తాలూకాలోని చిన్నరైతులు, కూలీలు వలసపోతున్నారని జిల్లాకాంగ్రెస్ సభ్యులు శ్రీ బి. రామిరెడ్డి వెల్లడించారు. గుత్తి తాలూకాలోని, పామిడి, నాగసముద్రం ఫిర్కాలలో ఇత్తనం చేసినదాదిగా చినుకుపడలేదని, కరువుగాపం లేక రైతులు పశువులను అమ్ముకుంటున్నారని ఎద్దులపల్లి పంచాయతీ అధ్యక్షులు శ్రీ యన్. హనుమంతారెడ్డి ప్రకటించారు. పైర్లు ఎండి పోతున్నాయనీ, కపిలబావులలో నీరు యింకి పోయిందని, మంచినీటికికూడ కరువువుందని గుత్తిచెరువు పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ పి. సదాశివరెడ్డి తెలియజేశారు.

### కర్నూలుజిల్లా

కర్నూలుజిల్లాలో ముఖ్యంగా నంద్యాల, నందికొట్కూరు, కోవెలకుంట్ల, శిరువెళ్ల తాలూకాలలో మొదటిపైర్లు, ప్రత్తి, జొన్న కనగ, కొర్రపంటలు వర్షాలులేకనూ; పూతకాయవుండగా తెగుళ్ళు కనపడ్డం ప్రత్తిపంటకు తెగుళ్ళవల్ల పంటలన్నీ నష్టమైనవని స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ యం. వెంకటయ్య ప్రకటించారు.

### కడపజిల్లా

కడపజిల్లాలోని కొన్ని ప్రాంతాలలో— ముఖ్యంగా పులివెందల తాలూకాలో వర్షాభావంవల్ల విత్తనాలు చల్లడానికికూడ వీలు లేకపోయిందనీ, మొదట వేసిన పంటలు ఎండి పోయినవనీ, ప్రజలు దుర్భిక్షానికి గురైవున్నారనీ, పశుగ్రాసానికికూడ కటకటపడవలసి వస్తున్నదని, కడప జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి, పార్లమెంటుసభ్యుడు శ్రీ వి. రామిరెడ్డి, కడప జిల్లా కాంగ్రెసుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ ఏ. పి. వీరారెడ్డి, శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి గారలు ముఖ్యమంత్రి సంజీవయ్యకు వినతిపత్రం సమర్పించారు.

—కొరవ 8-వ పేజీలో.



నవ్వులో, నడకలో: వేషంలో, వలపులో, వయ్యారంలో మగువలను మరపించి, మగవారిని మురిపించే ప్రతిభావంతుడైన స్త్రీ వేషధారి

**పద్మశ్రీ స్థానం నరసింహారావు**

ఈవారంలో వీరు షష్టిపూర్తి జరుపుకున్నారు.


## వరద బాధితులకు
### శక్తివంచన లేకుండా సహాయము చేయండి



## ప్రధాని జాతీయ సహాయక నిధికి
## విరివిగా విరాళా లివ్వండి

మీ విరాళాలను కార్యదర్శి, ప్రధాని జాతీయ సహాయకనిధి, ప్రధాన మంత్రి సెక్రటేరియట్, సౌత్ బ్లాక్, న్యూఢిల్లీ అనే చిరునామాకు పంపించండి. మీరు పంపే చెక్కులమీద ప్రధాని జాతీయ సహాయక నిధికి చెల్లించవలెను, అని వ్రాయండి.


# నెల్లూరు

## ★ శ్రీహరికోట అభివృద్ధి: ఢిల్లీలో రాయబారం
## ★ తూపిలిచెరువు-కలెక్టరు పరిశీలన-రైతులనివేదన కొక్కుపాడు, బుర్లావారిపాళెం ప్రజల విజ్ఞప్తులు
## ★ బిజ్జింపల్లె పంచాయతీ అధ్యక్షుని మరణం

### తూపిలిచెరువు: కలెక్టరు

13 తేది వాకాడు సమీపంలో స్వర్ణముఖి కాల్వ వద్దవున్న తూపిలిచెరువు కాలువను పరిశీలించుటకువచ్చిన కలెక్టరు శ్రీ మన్జాల్ హాగ్, కాకినాడ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ సి హెచ్. వేణుగోపాలరావు, గూడూరు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ డి. రాధాకృష్ణారెడ్డిగారలను శ్రీ యం బలు నల్లకరెడ్డి చంద్రశేఖరరెడ్డి, దువ్వూరు సుబ్బరామరెడ్డి, టి. వి. రమణారెడ్డిగారలు తూపిలిచెరువు రైతులపక్షంగా కలుసుకొని, చెరువు దుస్థితిని గూర్చి నివేదించారు. కలెక్టరుగా ఈచెరువు క్రింద పంటలులేక, దానిమీద ఆధారపడిన 16 గ్రామాల రైతులు బక్కచిక్కిపోయారని, తూపిలిగ్రామం నిర్మానుష్యమైనదని; 1937 నుండి ఎంతోమంది మంత్రులకు నివేదించుకున్నామని, ఎన్నో రైతుమహాసభలద్వారా ఆందోళనచేశామని, కాని యీ రోదనంతా చెవిటివాని ముందు శంఖానినట్లయిందని ఎంతో నిర్వేదంతో విన్నవించుకున్నారు.

తేముగుంటవద్ద స్వర్ణముఖినుండి తేరద్యే పులికాల్వనుండి తూపిలి చెరువుకు కాల్వ త్రవ్వుట; కోట సమీపంలో చల్లకాల్వ పాయ దలకు ఆనకట్టకట్టి, అక్విడెట్ ద్వారా తూపిలి చెరువుకు నష్టయికాలువ ఏర్పరచుట; కాల్వ వద్ద ఆనకట్టకట్టి తూపిలి కాల్వకు నీటిసరఫరా గావించుట— రైతులు ప్రతిపాదించిన యీ మూడు సూచనలు వివిధకారణాలతో ప్రభుత్వంచే త్రోసివేయబడినవనీ; కాని గూడలి

—కొరవ 9-వ పేజీలో.

# అమలాపురం సబార్డినేటు జడ్జికోర్టులో

O. S. No. 6 of 1959. E. P. No. 57 of 1961.

చందలాడ చినవీర్రాజుగారు .... —వాది.

2. బిక్కిన సూర్యవెంకటసుబ్బారావుగారు వగైరాలు —ప్రతివాదులు.

ఈ నెంబరు డిక్రీబాకీకి యీ దిగువ షెడ్యూలు ఆస్తి పై కోర్టువారియెదుట 24—10—61 తేదిన పగలు 11 గం॥ లగాయతు వేలము వేయబడును. గనుక పాటదార్లు పాడుకోవచ్చును.

—జె. సత్యనారాయణమూర్తి - అడ్వకేటు.

22—9—61 తేది, అమలాపురం.

## షెడ్యూలు

| S. No. | Sub-District | Village | Inam or Zerayati | Dry or Wet | Survey number & Letter | Full Extent | Side | Extent mortgaged | Former Boundaries | Present Boundaries |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | Rajole | Tatipaka | inam | Wet | 233-2 | | i) East 2-52<br>ii) West 0 10 | 2.62 | East: House wall of Sunkara Veeraswamy<br>South } West } Road<br>North: land of dfts 1 to 3, 7 and 8<br>House in the west of ac 0-10 cents above<br>East } North } Land of dfts 1 to 3, 7 & 8<br>South } West } Road | Bounderies for ac. 2-62 Items 1 & 2.<br>East: Molleti Chellayya & others<br>South: Road<br>West: Road & irrigation channel<br>North: Gubbala Suryanarayana and others lands<br>No. 1, Door No, 4/21 R. C. Slab building. No. 2. Door No. 2/5 C. Tulasi Mahal Cenema<br>Permanent theatre and shop rooms (3) Door No. 2/64A Sri Radhakrishna boiled raw Rice mill and oil mill.<br>The three buildings within the above boundaries were constructed after purchase by dfts 1 to 3 and hence accretions to the property. |
| 2. | | i) Vacant site | | | 124-3 A(2) | 2-65 | East | 0-06 | East: Local Fund Road 50 links<br>South: vacant site 120 links<br>West: ,, 50 links<br>North: site of dfts 1 to 3, 7 & 8 120 links. | East: Local Fund Road<br>South: Government Site<br>West: Cattle pound<br>North: House of Tummalapalli Rama Rao.<br>Door No. 1/276 new R. C. building with godowns constructed after purchase by dfts 1 to 3 and hence accretions. |
| | | ii) Thatched shed and accretions | | | 124-3 A(2) | | | | East: main road 18 yds 1 ft. South: joint lane of Maddula Gavaramma and dfts 1 to 3, 7&8 10 yds. 1 ft.<br>West: Item 2 Houeses below 18 yds, 2 ft.<br>North: joint lane with Maddula Subbanna 10 yds, 1 ft. (2) East: Item 1 above 18 yds. South: site of Maddula Gavaramma and Kasina Pullayya 19 yds, 2 ft. West: Asal minaha 18 yds. North: site of Maddula Subbanna 18 yds. | |
| 3. | | Gramkamtam Housisite | | | 124-3 | 60 sq. yards | | 60 sq. yards | (i)East: road 6 yds. South: Kasina Pullayya house 10 yds. West: Item 2 below and Kasina Pullayya's site 6 yds. North: 1 to 3, 7 & 8 dfts site 10 yds. Total 60 sq yds. | |
| | | | | | | 60 sq. yards | | 60 sp. yards | (ii) East: Item 1 above 5 yds. South:site of Kasina Pullayya 12 yds<br>West :Do 5 yds<br>North site of dfts 1 to 3, 7 & 8 12 yds. total 60 Sq. yds. These itemes with coconut gardens and accretions. | |
| 4. | | | | | (i) 122-3 Purchased | | | 0-04 | East: Land of dfts 1 to 3, 7 & 8<br>South: Site of Gatiganti Thota<br>West: Drainage channel<br>North: Land of dfts 1 to 3, 7 & 8 | East: Local Fund Road<br>South: Bangalow of dfts 1 to 3 7 & 8 and item 2 below<br>West: Drainage Channel<br>North: Sri Ramalingeswara Rice Mill.<br>(i) Door No. 1/91 R. C. Slab building paddy and jaggary godowns. |
| | | | | | (ii) 122-3 Purchased from Ilapakurti Sathyanarayana | | | 0-04 | East: Local fund road<br>South: wall of dfts 1 to 3, 7 & 8 18½ yds<br>West: Road 16½ yds<br>North: ,, 18½ yds | |
| | | | | | (iii) 122-3 ,, Ilapakurti SathyaNarayana & Venkatrao | | | 300 sq. yards | East: Local Fund Road 16½ yds<br>South: Wall of dfts 1 to 3, 7 & 8- 18½ yds<br>West: Road 16½ yds<br>North: 18½ yds | (ii) Item II Door No. 1/167 bangalow. These two were constructed after purchased by dfts 1 to 3 and hence accretions to the property mortgaged. |

(See Page 11)

## అమలాపురం సబార్డినేట్ జడ్జికోర్టు

(CONTINUED FROM PAGE 10)

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | (iv) | 122-3 | ,, Putta Sathyanarayanamurthy & Apparao | | 644 sq. yards 2 feet | East: Mala Road 24 yds 1 ft.<br>South: 26½ yds Do<br>West: 24 yds 1 ft Do<br>North: Ilapakurti Venkatarao 26½ yds | |
| 5. | | | Zeroyati coconut | Dry | 34-5 | | North | 0-27½ | East: Vacant site<br>South: Land purchased in the name of Bala Rajaratnam<br>West: Local Fund Kolimi | |
| 6. | | | Inam | ,, | 34-6 | | North | 0-15 | North: Zeroyati of dfts 1 to 3, 7 & 8 | |
| 7. | | | ,, | ,, | 121-5 | | | 0-02 | 188 links, West: land of dfts 1 to 3, 7 & 8 10 links<br>North: Ramalingeswara Rice Mill in Bikkina Venkataswami's name, | |
| 8. | | | ,, | ,, | 34-6 | | | 0-20 | East: 1 to 3, 7 & 8 dfts and puntha<br>South: Land S No. 34/6<br>West: side cannal<br>North 1 to 3, 7 & 8 dfts Inam | |
| 9: | | | Zeroyati | Wet | 13-12 | | West | 0-53 | East: 13/12 land sold to Bikkina Veeraswami<br>South: Road<br>West: Zeroyati of Gogichitti Subbayya.<br>North: Land of dfts 1 to 3, 7 & 8 | |
| 10. | | | Inam | Dry<br>Coconut garden | 233-1A<br>233-1B | 1.36 | West | (i) 0-08<br>(ii) 0-34 | East: Gubbal Maruthis Land<br>South: Land of dfts 1 to 3, 7 & 8<br>West: Item 1 above<br>North: Land of Gubbala Chinna-Venkataswami<br>The said land with coconut trees | |
| 11. | | | ,, | Dry | 231-1 | 0-23 | North | (i) 0-06 | East: Land of Chirla Sundarasivarao<br>South: Land of Gubbala Bapanayya<br>West: Local Fund Road<br>North: Land of Tadi Musalayya | |
| | | | | Wet | 233-18 | 1-36 | East | (ii) 0-38 | East: Land of Chirla Sundarasivarao<br>South, West: Land of dfts 1 to 3, 7 & 8<br>North: Land of Gubbala Bapanamma | |
| 12. | | | Zeroyati | Dry | 36-5 | 0-29 | North | 0-14½ | East: Godavary Bund<br>South: Putta Bulli Abbayi Garu<br>West: Government Badava<br>North: land of Battula people | |
| 13. | | | ,, | ,,<br>Coconut garden | 94-6 | | | 1-16 | East: Inam and Zeroyati of Bikkina Ramayya<br>South: Cannal Bund<br>West: Cannal<br>North: Coconut garden of Bikkina-Venkanna | |
| 14. | Manepalli | | Zeroyati | Dry | 173-2<br>170-1<br>193-3<br>193-2<br>197-4 | | South<br>,,<br>West<br>South | 3-63<br>(i) 2-20<br>0-26<br>1-15<br>0-28 | | |
| | | | | | 187-1 | | | (i) 0-21 | East: Irrigation channel<br>South: Tiled Bangalow and lands of dfts 1 to 3, 7 & 8<br>West: Item 2 below<br>North: Bikkina Bulli Subbarayudu-Garu | |
| | | | | | | | | (ii) 0-00½ | East: Item 1 above<br>South, North: Land of dfts 1 to 3, 7 & 8.<br>West: Road<br>Boundaries of tiled Bangalow in item 1.<br>East, North: Land dfts 1, to 3, 7 & 8<br>South, West: Tiled Bangalow of dfts 1 to 3, 7 & 8 | |
| | | | | Wet | 170-3 | | | 1-94 | | |
| 15. | Palcole | Doddi-Patla | Zeroyati | ,, | 335-2 | 19-95 | South | 6-62 | East: Government Pati Revu<br>South: Chegondi Surya Narayana Rao's Land.<br>West: Government Puntha<br>North: Land of Chegondi Narasimharao and others | |

(See Page 12)

# వార్తలు - వ్యాఖ్యలు

కాని శ్రేయఃపాత్రుడు, పూజనీయుడైన తన మహానాయకుని భారతప్రజలు వదలుకో గలరా? అది అసంభవం.

* * *

కాంగ్రెస్‌పట్ల, కాంగ్రెస్ ఆశయాలపట్ల విశ్వాసమున్న వారే కాంగ్రెస్‌కు విరాళాలివ్వవలసిందని, కాంగ్రెస్‌తోపాటు అన్ని పార్టీలకు యివ్వడంతగదని, ప్రధాని శ్రీ నెహ్రూ శ్రీమంతులకు సలహాయిచ్చారు.

కోటీశ్వరులకు కావలసింది తమ ఆర్జనలు, తమ భద్రత, తమ సంక్షేమమే కాని, పార్టీ రాజకీయాలు కాదు. తమ పనులు చక్కబెట్టుకొనుటకు అధికారపార్టీని; తమపట్ల వ్యతిరేక వైఖరిని అవలంబించకుండుటకు ప్రతిపక్షాలను వీరు అభిమానిస్తుంటారు. అంతేగాక ప్రస్తుతం కాంగ్రెస్ అనుసరిస్తున్న సోషలిస్టువిధానంలో విధులవిషయంలో కోటీశ్వరులకు స్వేచ్ఛవదలితే వారిమొగ్గు సహజంగా కాంగ్రెస్‌వైపు, కేక అతివాదపార్టీలవైపు వుండదనేది మనం వూహించవచ్చు. ఈ వాస్తవిక విషయాన్ని దృష్టిలో వుంచుకున్నపుడు, ప్రధాని సలహా యెంత అవాస్తవికమైనదో తెలుస్తుంది. ప్రధానిలాంటివ్యక్తి ఇతరపార్టీలకు విరాళాలివ్వవద్దని చెప్పకుండడమే వారిలంతస్తుకు తగివుంటుందని మా అభిప్రాయం.

* * *

పుటల సంఖ్యనుబట్టి పత్రికలధర వుండాలనే చట్టం రాజ్యాంగవిరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పుయిచ్చింది. పూనాలోని ఒక పత్రికా సంస్థచేసిన దావాపై కోర్టు పై అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

కోట్లాది పెట్టుబడిపెట్టి, ఎక్కువ పుటలను తక్కువధరకుయిచ్చే వ్యాపారసరళి పత్రికలనుండి; సేవాధ్యేయంతో, ఆధారంలేని ఆర్థికవసతులతో నడిచే చిన్నపత్రికలకు రక్షణనిచ్చేనిమిత్తం భారతప్రభుత్వం ఈ చట్టాన్ని చేసింది. ఎక్కువ పుటలను తక్కువ ధరకుయిచ్చే పత్రికల సర్క్యులేషన్ తప్పక పెరుగుతుంది. సర్క్యులేషన్ పెరిగినపుడు ప్రకటనల ఆదాయం పెరుగుతుంది. ఎక్కువ పుటలు, తక్కువధరవల్ల ప్రారంభంలో వచ్చేనష్టం ఈవిధంగా పూడడమేగాక, విశేషలాభాలను చేకూరుస్తుంది. ఇలాంటి అవకాశం చిన్నపత్రికలకు వుండదు. పెద్దపత్రికలమధ్య చిన్నపత్రికలబ్రతుకు దుర్భరమే. ఈపరిస్థితులలో సుప్రీంకోర్టుతీర్పు చిన్నపత్రికలకు చావుదెబ్బ. ఈతీర్పుదృష్ట్యా ప్రభుత్వము చిన్నపత్రికల రక్షణకు మరేమార్గాన్ని అవలంబిస్తుందో చూడవలసివున్నది.

* * *

తారాసింగ్ ప్రాయోపవేశ సమస్యలతో సతమతమవుతున్న పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ కైరాను తన మంత్రిమండలిసభ్యుని బర్తరఫ్‌చేసి అంతరంగిక అలజడినికూడా కోరి తెచ్చుకున్నారు. మంత్రిమండలి రాజీనామాయిచ్చి, తిరగా మంత్రివర్గయేర్పాటులో అయిష్టుడైన మంత్రిని మినహాయించడం రాజ్యాంగ సాంప్రదాయం. కైరాన్ దానిని అతిక్రమించాడు. అందువల్లనే విశ్రాంతిలో వున్న రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ కూడా ఈ అనుచితచర్యను ఆక్షేపించాడని వార్తలు వచ్చాయి. కైరాన్ రాజ్యాంగసాంప్రదాయాన్నేగాక, పార్టీ క్రమశిక్షణనుకూడా పాటించలేదు. ఇంత తీవ్రమైనచర్యకు గడంగే ముందు హైకమాండు అనుమతిని తీసుకో లేదు. కైరాన్ యింత నిరంకుశంగా వ్యవహరించినా, కాంగ్రెస్ కార్యవర్గం ఆ విషయాన్ని చర్చించకుండా వదలివేసింది. ప్రస్తుత క్లిష్టసమయంలో కైరాన్‌ను నొప్పించదలచుకోకపోవడమే దీనికి కారణమట. కృష్ణమీనన్ వలెనే కైరాన్‌కూడా ప్రధాని అభిమానపాత్రుడని ప్రతీతి. అందువల్ల వారు ఎటువంటివారైనా, ఏమిచేసినా చెల్లిపోతున్నది. ఏమైనా నిష్పాక్షికంగా వుండవలసిన హైకమాండు అయినవారికి ఆకులలో, కానివారికి కంచాలలో వడ్డించే పద్ధతిని మానుకోకుంటే, వారిపట్ల మిగిలివున్న ఆ కాస్త విశ్వాసంకూడాపోతుంది.

* * *

మద్రాసు భూసంస్కరణల బిల్లులో కొన్ని మార్పులను తీసుకురావలసిందిగా కోరుతూ కమ్యూనిస్టు రైతుసంఘం రాష్ట్రవ్యాప్తంగా సత్యాగ్రహం ప్రారంభించింది. వారికోర్కెలలో ముఖ్యమైనది గరిష్ఠపరిమితి 30 ఎకరాలనుండి 15 ఎకరాలకు తగ్గించాలనేది. ఇప్పటి వరకు 12 వేల మంది అరెస్టు అయినారని కమ్యూనిస్టుల వార్త. భూసంస్కరణ బిల్లు చర్చలో ప్రభుత్వమే చేస్తున్న కొనిమార్పులు, తమ ప్రభావం వల్లనేనని వీరు డబ్బా వాయించుకుంటున్నారు. అందువల్లనే ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ ఈ సత్యాగ్రహాన్ని ఎన్నికలముందు కమ్యూనిస్టుల ప్రదర్శనగా వర్ణించాడు. కామరాజుమీద, కాంగ్రెస్‌మీద వుండే గ్రుడ్డిద్వేషంతో అసలు భూసంస్కరణలకే వ్యతిరేకి అయిన రాజాజీ, కామరాజ నాడారును వ్యాఖ్యానిస్తూ సత్యాగ్రహసంచారం కాంగ్రెస్ ప్రదర్శనం కాదాఅని వెక్కిరిస్తున్నారు.

గరిష్ఠ పరిమితుల విషయంలో ఏ రాష్ట్రంలో తలపెట్టనిసత్యాగ్రహాన్ని కమ్యూనిస్టులు మద్రాసులో ఎందుకు తలపెట్టారో దురూహ్యం!

---

మాకు అత్యంత సన్నిహిత బంధువు - ప్రీతిపాత్రుడు - సుగుణాలఖని జొన్నలగడ్డ జగన్మోహనరావు మమ్ము - భార్యాబిడ్డలను - తమ్ములను దుఃఖసాగరమున ముంచి 25-9-1961 తేది హృదయ చలనమాగి పోయి హఠాత్తుగా మరణించిరి. వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని భగవంతుని మిక్కిలి ప్రార్థించుచున్నాము.

కరటంపాడు,
27-9-61.

వేమనవారి కుటుంబీకులు,
గూటూరువారి కుటుంబీకులు.

---

## అమలాపురం సబ్‌ఆర్డినేట్ జడికోర్టు

(CONTINUED FROM PAGE 11)

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | 348-10 | 0-55 | ,, | 0-38 | East: Government Puntha | |
| | | | | | | | | 7-00 | South: Chegondi Surya Narayana Rao's Land | |
| | | | | | | | | | West: Land of Bandaru Rama Rao Etc., | |
| | | | | | | | | | North: Chegondi Narasimha Rao | |
| | | | | | | | | | The said land with coconut and other trees. | |
| 16. | | | | Dry | 333-7 | 0-61 | | 0-61 | East: Government Puntha | |
| | | | | | 333-10 | | | 0-39 | South: Land of Kanuri Gangaraju | |
| | | | | | | | | 1-00 | West: Kandrejula Narasimhamurthi Etc. | |
| | | | | | | | | | South: 1 to 3, 7 & 8 dlts Zeroyati | |
| 17. | | | ,, | ,, | 338 | | | 14-92 | | |
| | | | ,, | ,, | 347 | 0-66 | | 0-35 | | |
| | | | | | | | | 15-27 | | |
| 18. | | | ,, | ,, | 336-2 | 19-95 | | 1- 0 | East: Godavary Paya Poramboke | |
| | | | | | | | | | South: Land of dlts 1 to 3, 7 & 8 | |
| | | | | | | | | | West: Government Puntha | |
| | | | | | | | | | North: Chegondi Baburao alias Ramajogayya's Land. | |
| 19. | Peddalanka of Doddi-Pattu | Coconut garden | | | 334-2 | | | | | |
| | | | | | 348-9 | 0-10 undivided ½ | | 0-03 | | |
| 20. | Rajole | Kadali | Inam | Wet | 1060-3 | 3-92 | | 0-69 | | |
| | | | | | | | | 1-31 | | |
| 21. | ,, | ,, | ,, | Wet | 1082-1 | 1-94 | | 1-94 | | |
| 22 | ,, | Chennadam hamlet of Kadali | ,, | Wet | 1080-1 | 2-29 | | 2-29 | | |
| 23. | ,, | Pannamanda | Zeroyati | Wet | 232-5 | 0-17 | | 0-17 | | |

The lands as per above schedule with all trees, Easement rights and the sites with accretion.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore